**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్


నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :149 ఆదివారం, డిసెంబర్ 29, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2

# ఏఐతో వైద్య సేవలు

**సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ఆరోగ్యశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం**

**190 కొత్త 108 అంబులెన్సుల కొనుగోలుకు ఆమోదం**

**అంబులెన్స్‌ల సిబ్బందికి అదనంగా రూ.4 వేల అలవెన్సు**

**బీమా విధానంలో ఎన్టీఆర్ వైద్య సేవ.. ప్రతి మండలంలో జనఔషధి**

అమరావతి: వైద్య సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ)సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆరోగ్యశాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖను గాడిన పెట్టి, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్యశాఖ దృష్టిపెట్టాలని సూచించారు. వైద్యశాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలకు

2లో



2లో

# సాహో నితీశ్..

**బాక్సింగ్ డే టెస్టులో**

**తెలుగు కుర్రాడి వీరోచిత శతకం**

**సూపర్ సెంచరీతో విజృంభణ**

**మెల్‌బోర్న్ టెస్టులో తెలుగు క్రికెటర్ సత్తా**

**సుందర్‌తో కలిసి రికార్డు భాగస్వామ్యం**

**8వ స్థానంలో వచ్చి శతకం బాదిన నితీశ్**

**అండగా నిలిచిన వాషింగ్టన్ సుందర్**

**భారత్‌కు తప్పిన ఫాలోఆన్ గండం**

**తొలి ఇన్నింగ్స్‌లో 358/9**

# ‘ఫార్ములా- ఈ’ రేసు కేసు 7న విచారణకు రండి

**అంతకుముందే 2న బీఎల్ఎన్ రెడ్డి, 3న అర్వింద్‌కుమార్‌ను విచారించనున్న అధికారులు**

**వారికి కూడా సమన్లు జారీ... విదేశీ సంస్థకు నేరుగా సొమ్ము బదిలీ చేయడంపైనే ఫోకస్**

**మనీలాండరింగ్‌తోపాటు ఫెమా కింద కూడా దర్యాప్తు**



హైదరాబాద్: ఫార్ములా%-%ఈ రేసు వ్యవహారంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌కు శనివారం సమన్లు జారీ చేసింది. వచ్చే నెల 7వ తేదీన ఈడీ విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో సహ నిందితు లుగా

- మిగతా 2వ పేజీలో



2లో

# వైసీపీ నేతలకు అహంకారం తలకెక్కింది..

**అధికారులపై దాడులు చేస్తే ఎవ్వరినీ సహించేది లేదు**

**వచ్చి సీమలోనే కూర్చుంటా.. పిచ్చివేషాలు వేస్తే దుస్తులిప్పి కొడతాం**

**సీమ వాసులూ.. ధైర్యంగా బయటికొచ్చి దాడులు ఎదుర్కోండి**

**ప్రభుత్వం అండగా ఉంటుంది.. సింహాద్రిపురం రైతు ఆత్మహత్యపై సమగ్ర విచారణకు ఆదేశించాం: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**

**వైసీపీ దాడిలో గాయపడ్డ ఎంపీడీవో జవహర్‌బాబుకు పరామర్శ**

# ఆర్థిక సంస్కర్త మన్మోహన్‌సింగ్‌కు అంతిమ వీడ్కోలు

**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ భారతావని కన్నీటి నివాళులు**

**యమున ఒడ్డున లాంఛనాలతో అంత్యక్రియలు**

**చితికి నిప్పంటించిన పెద్ద కుమార్తె ఉపిందర్ సింగ్**

**రాష్ట్రపతి, ప్రధాని, సోనియా, రాహుల్ నివాళి**

**శ్మశానవాటికలో అంత్యక్రియలపై కాంగ్రెస్ అభ్యంతరం**

**స్మారకానికి స్థలమిస్తాం.. రాజకీయం తగదు: కేంద్రం**



న్యూఢిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ భారతావని కన్నీటి నివాళులర్పించింది. దేశ ఆర్థిక సంస్కర్తకు శనివారం ఉదయం ఢిల్లీలో యమునానది ఒడ్డున ఉన్న నిగమ్ బోధ్ ఘాట్‌లో కేంద్ర ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. మన్మోహన్‌సింగ్ చితికి ఆయన పెద్ద కుమార్తె ఉపిందర్‌సింగ్ నిప్పంటించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, స్పీకర్ ఓంబిర్లా, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, త్రివిధ దళాల అధిపతులు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలు రాష్ట్రాల సీఎంలు మన్మోహన్ అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించారు. ఆర్మీ ఫిరంగి వాహనంలో ఏఐసీసీ కార్యాలయం నుంచి మన్మోహన్ భౌతికకాయాన్ని నిగమ్ బోధ్ ఘాట్‌కు అంతిమయాత్రగా తీసుకొచ్చారు. అనంతరం 21 తుపాకులతో

- మిగతా 2వ పేజీలో



# ఆస్ట్రేలియా, జర్మనీకి చలో చలో!

**కఠిన వీసా నిబంధనలతో అమెరికా, యూకేకు దూరం**

న్యూఢిల్లీ, డిసెంబరు 28: ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు తమ ఇమిగ్రేషన్ విధానాలను



# సాగు భూమికే రైతుభరోసా

**శాటిలైట్ సర్వే ద్వారా సాగు విస్తీర్ణం వివరాల సేకరణ**


**గ్రామాలు, పంట రకాలు, సర్వే నంబర్లవారీగా అధ్యయనం**

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వెల్లడి**

# నిష్కళంక నాయకా సెలవిక

(మొదటి పేజీ తరువాయి)

త్రివిధ దళాల సైనిక వందనం ఇచ్చాయి. మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్, పెద్ద కుమార్తె ఉపిందర్ సింగ్ , రెండో కుమార్తె దమన్ సింగ్, మూడో కుమార్తె అమృత్ సింగ్ నిగంబోధ్ ఘాట్ వద్ద అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తన చివరి ప్రయాణంలోనూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ తనకు ఇష్టమైన నీలి రంగు తలపాగా ధరించేలా ఏర్పాట్లు చేశారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యాల్ వాంగ్‌చుక్ సహా పలువురు విదేశీ నేతలు సైతం అంత్యక్రియలకు హాజరయ్యారు. సిక్కు మత సంప్రదాయాల ప్రకారం ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చితిని పేర్చి పార్థివదేహాన్ని దహనం చేశారు.



**ఏఐసీసీలో పార్థివదేహం**

మన్మోహన్ గురువారం రాత్రి మృతి చెందగా శుక్రవారం ఆయన నివాసంలో పార్థివ దేహాన్ని ఉంచారు. శనివారం ఉదయం గురుద్వార్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 9 గంటలకు కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చారు. అక్కడ మన్మోహన్‌సింగ్ భౌతిక కాయానికి కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక సహా కాంగ్రెస్ నేతలు, అభిమానుల నివాళుల తర్వాత 10 గంటలకు అంతిమయాత్రను ప్రారంభించారు. రాహుల్‌గాంధీ మన్మోహన్ పాడెను మోశారు. పార్థివదేహంతో పాటు అదే వాహనంలో నిగమ్ ఘాట్‌కు వెళ్లారు. అదే వాహనంలో సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉన్నారు. రాహుల్‌గాంధీ స్వయంగా రేవంత్‌రెడ్డిని పిలిచి పక్కనే కూర్చోబెట్టుకున్నారు. మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించిన వారిలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, దామోదర రాజ నరసింహ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, సర్వే సత్యనారాయణ, కేవీపీ రామచంద్రరావు, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, వద్దిరాజు రవిచంద్ర, కేఆర్ సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ మాటల యుద్ధం**

అంతిమ సంస్కారం, స్మారక స్థూపంపై కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం జరిగింది. ప్రపంచ ప్రఖ్యాతి గడించిన మన్మోహన్‌ను బీజేపీ సర్కారు అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఆయన బతికున్నంత కాలం ఎప్పుడైనా గౌరవించారా? అంటూ బీజేపీ ఎదురు దాడికి దిగింది. స్మారక నిర్మాణం చేపట్టేందుకు వీలున్న స్థలంలోనే మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు నిర్వహించాలని కాంగ్రెస్ కోరింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే శుక్రవారం ఉదయం ప్రధాని మోదీతో ఫోన్‌లో ఈ విషయం మాట్లాడారు. ఆ తర్వాత లేఖ రాశారు. మాజీ ప్రధానులు, రాజనీతిజ్ఞులకు అంత్యక్రియలు నిర్వహించిన ప్రదేశంలోనే స్మారకాలు ఏర్పాటు చేయడం దేశంలో సంప్రదాయంగా వస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఖర్గే లేఖపై కేంద్ర హోంశాఖ వివరణ ఇచ్చింది. మన్మోహన్ స్మారకం కోసం ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని తెలిపింది. స్మారకం నిర్మాణం కోసం ట్రస్టును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. కేంద్రం స్పందించిన తీరుపై కాంగ్రెస్ అసహనం వ్యక్తం చేసింది. మరోవైపు, మన్మోహన్ మరణంపై కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని బీజేపీ జాతీయ నేత సుధాన్షు త్రివేది మండిపడ్డారు. ఇదిలా ఉండగా, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణించినప్పుడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) కనీసం సంతాప సభ నిర్వహించలేదని ఆయన కుమార్తె శర్మిష్ట ముఖర్జీ మండిపడ్డారు. మన్మోహన్‌కు స్మారకం నిర్మించాలని ఖర్గే మోదీకి ప్రతిపాదన చేసిన నేపథ్యంలో శర్మిష్ట ఈ మేరకు 'ఎక్స్'లో స్పందించారు. '2020 ఆగస్టులో నాన్న చనిపోయినప్పుడు కాంగ్రెస్ నాయకత్వం కనీసం సంతాపం తెలిపేందుకు సీబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు' అని శర్మిష్ట పేర్కొన్నారు.

మన్మోహన్‌ను కేంద్రం అవమానించిందని రాహుల్ ఆరోపించారు. "మన్మోహన్ భారతదేశానికి ముద్దుబిడ్డ. ఆయన హయాంలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది. ఆర్థిక రంగంలో దేశం అద్భుతంగా ఎదగడంలో మన్మోహన్ సేవలు వెలకట్టలేనివి. అటువంటి గొప్ప మనిషిని ఎన్డీఏ ప్రభుత్వం అవమానించింది. ఇప్పటివరకు దేశానికి ప్రధానులుగా చేసిన వారికి అంత్యక్రియలు అధికారిక శ్మశాన వాటికలో జరిగేవి. దీనివల్ల ప్రధానుల అంతిమ సంస్కరాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు. మరి మన్మోహన్ సింగ్ విషయంలో మాత్రం ఢిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో నిర్వహించారు. అది ముమ్మాటికీ మన్మోహన్‌ను అవమానించడమే" అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

# ఆస్ట్రేలియా, జర్మనీకి చలో చలో!

(మొదటి పేజీ తరువాయి)

సవరిస్తున్నాయి. కొన్ని దేశాలు వీసా నిబంధనలను సడలిస్తుంటే మరికొన్ని కొత్తగా పరిమితులు విధిస్తున్నాయి. ఈ మార్పుల ప్రభావం విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించాలనుకొనే భారతీయ విద్యార్థులపై పడుతోంది. కొన్నేళ్లుగా మన దేశ విద్యార్థులకు అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియా గమ్యస్థానాలుగా ఉన్నాయి. చదువు పూర్తయిన తర్వాత ఉపాధితో పాటు శాశ్వత నివాసానికి అవకాశం కల్పించే దేశాలవైపు ప్రస్తుతం విద్యార్థులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఈ విషయంలో ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ వంటి దేశాలు భారతీయ విద్యార్థులకు ఆకర్షణీయమైన ఎంపికలుగా మారుతున్నాయి. దీనికి విరుద్ధంగా అమెరికా, యూకే ఈ ప్రక్రియలను సరళతరం చేయడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యార్థులకు మొదటి ఎంపికగా ఉన్న అమెరికాకు కొంతకాలంగా దరఖాస్తులు తగ్గుముఖం పట్టాయి. సంక్లిష్టమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న తిరస్కరణ రేట్లు, ఉద్యోగ భద్రతపై ఆందోళనలు వంటి అంశాలు విద్యార్థులను పునరాలోచనలో పడేస్తున్నాయి. ట్రంప్ మళ్లీ అధికారంలోకి రావడంతో భారతీయ విద్యార్థులకు మరింత అనుకూలమైన ఇమిగ్రేషన్ విధానాలు, గ్రీన్ కార్డు జారీలో సడలింపులు ఇస్తారన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. స్నేహపూర్వ వీసా విధానాలు, బలమైన మౌలిక సదుపాయాలతో భారతీయ విద్యార్థులకు కెనడా చాలాకాలంగా కీలక గమ్యస్థానంగా ఉంది. అయితే కఠినమైన ఇమిగ్రేషన్ నిబంధనలు, పరిమితమైన అనుమతులు దరఖాస్తుల సంఖ్య క్షీణతకు కారణమవుతున్నాయి. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ 2024లో 4,37,000 స్టడీ పర్మిట్లను కేటాయించడం అంతర్జాతీయ విద్య పట్ల కెనడా నిబద్ధతకు నిదర్శనమని నిపుణులు పేర్కొంటున్నారు. భారతీయ విద్యార్థుల పట్ల యూకే మిశ్రమ వైఖరి కనబరిచింది. గ్రాడ్యుయేట్ విద్యార్థులు చదువులు పూర్తి చేసిన తర్వాత రెండేళ్ల పాటు పనిచేయడానికి అనుమతిస్తుంది. పీజీ విద్యార్థులు డిపెండెంట్లను తీసుకురావడంపై ఆంక్షలు విధించడం వారిని కలవరపెడుతోంది. విపరీతమైన రద్దీ, వనరుల కేటాయింపులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంలో భాగంగా 2025 నాటికి విదేశీ విద్యార్థుల నమోదును 2,70,000కు పరిమితం చేయాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయించింది. ఆస్ట్రేలియా వర్సిటీల్లో సీట్ల కోసం పోటీ మరింత పెరిగినప్పటికీ కెనడా తరహాలో పొడిగించిన పోస్టు స్టడీ వర్క్ ప్రయోజనాలు విద్యార్థులను ఊరిస్తున్నాయి.

# సాగు భూమికే రైతుభరోసా

హైదరాబాద్: పంటలు సాగుచేసిన భూమికే రైతుభరోసా కింద పెట్టుబడి సాయం అందించనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించారు. ఇందుకోసం శాటిలైట్ సర్వే ద్వారా రిమోట్ సెన్సింగ్ డేటాను వినియోగించనున్నట్లు తెలిపారు. సర్వే నంబర్లవారీగా సాగులో ఉన్న భూమి విస్తీర్ణంతోపాటు ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందనే వివరాలను రిమోట్ సెన్సింగ్ డేటాతో పొందవచ్చని చెప్పారు. ఇదే విషయాన్ని ఈ నెల 26వ తేదీన 'సాగు రైతుకే భరోసా'శీర్షికతో ప్రచురితమైన కథనంలో 'సాక్షి'వెల్లడించింది. ఈ సంక్రాంతి నుంచి 'రైతుభరోసా'ప్రారంభించనున్న నేపథ్యంలో శనివారం సచివాలయంలో రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసే వివిధ కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సమావేశమయ్యారు.

**రిమోట్ సెన్సింగ్ డేటానే కీలకం**

సాగు చేసిన భూముల వివరాలను వ్యవసాయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు నమోదుచేస్తామని మంత్రి వెల్లడించారు. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీగా, సర్వే నంబర్ల వారీగా సాగుభూమి, పంటల వివరాలను సేకరిస్తామని చెప్పారు. సాగు భూముల విస్తీర్ణం, సాగుకు అనువుగా లేని భూముల విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందనే వివరాలను పక్కాగా నమోదు చేస్తామని తెలిపారు.

ఈ వివరాలను రైతుభరోసా పథకంతోపాటు, పంటల బీమా పథకానికి కూడా వినియోగిస్తామని పేర్కొన్నారు. పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభంలోనే గుర్తించడం, వరదలు, తుఫాన్‌ల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు తమ సంస్థల ద్వారా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్టుల గురించి వివరించారు. నమూనా సర్వే కింద రెండు మండలాల్లో పంటలు, గ్రామాల వారీగా సాగైన వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. సాగుకు అనువుగా లేని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు.

# మన్మోహన్ స్మారకచిహ్నం కోసం కేంద్రం స్థలం కేటాయిస్తుంది... అయినా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది: కిషన్‌రెడ్డి

**మాజీ ప్రధానులకు నిబంధనల ప్రకారమే**
**స్మారక స్థల కేటాయింపు ఉంటుందన్న కిషన్ రెడ్డి**

**ఖర్గేకు, మన్మోహన్ కుటుంబ సభ్యులకు**
**అమిత్ షా కూడా తెలిపారన్న కేంద్రమంత్రి**

**కాంగ్రెస్ రాజవంశానికి చెందని**
**ఆ పార్టీ ప్రధానులను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శ**



మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం కోసం కేంద్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తుందని, ఇది మాజీ ప్రధానులందరికీ నిబంధనల ప్రకారమే జరుగుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. మన్మోహన్ సింగ్ మరణాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. ఇది తమను నిరుత్సాహపరిచిందన్నారు. మన్మోహన్ అంత్యక్రియల విషయంలో తన వైఖరితో బీజేపీ ప్రభుత్వం ఆయనను అవమానించిందని, అంత్యక్రియలను అధికారిక స్మశాన వాటికలో కాకుండా నిగంబోధ్ ఘాట్ వద్ద జరిపిందని కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఈ విమర్శలపై కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నిబంధనల ప్రకారం మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం కోసం స్థల కేటాయింపు జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా... ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, మన్మోహన్ కుటుంబ సభ్యులకు తెలియజేశారని, కానీ కాంగ్రెస్ మాత్రం రాజకీయం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాజవంశానికి చెందని (నెహ్రూ, గాంధీ కుటుంబానికి చెందని) ప్రధానులు పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అగ్రనేత ప్రణబ్ ముఖర్జీ వంటి వారిని ఆ పార్టీ నిరంతరం మోసం చేస్తూ... అవమానాలకు గురి చేసిందని ఆరోపించారు. ఈ విషయం చరిత్రే చెబుతోందన్నారు. మన్మోహన్ మరణానికి కాంగ్రెస్ సంతాపం తెలియజేసినప్పటికీ... ఆ పార్టీ ఆయనకు చేసిన అవమానాలను మనం విస్మరించకూడదన్నారు.

# ఏఐతో వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం ఆమోదం తెలిపారు. అనారోగ్య సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి వచ్చే అవసరం లేకుండా, సాంకేతికత ద్వారా వైద్య సాయం పొందే పరిస్థితి తీసుకురావాలని సూచించారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్‌కార్డు ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధంగా పైలట్ ప్రాజెక్టు ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్ల మందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్యసేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభించాలని సీఎం చెప్పారు. పబ్లిక్, ప్రైవేటు సెక్టార్‌లోని బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి మండలంలో జనఔషధి మందుల షాపులను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. 108 సర్వీసు సిబ్బందికి జీతంతో పాటు అదనంగా రూ.4వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. వైసీపీ ప్రభుత్వం దీనిని రూ.2వేలకు కుదించిందని విమర్శించారు. ఆసుపత్రుల్లో చనిపోయిన వారి మృతదేహాలు తరలించే మహాప్రస్థానం వాహనాల సంఖ్యను పెంచాల్సి ఉందని అధికారులు తెలపగా సీఎం అంగీకరించారు. 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు. దీనికి ఏడాదికి రూ.9.45కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. ఆసుపత్రుల వద్ద అంబులెన్స్ మాఫియా వంటి ముఠాల ఆగడాలు సాగడానికి వీల్లేదని సీఎం స్పష్టం చేశారు. బాధలో ఉన్న వారిని పీడించే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రుల బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్యసేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా సీఎం చర్చించారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో 108, 104 సర్వీసులకు విడివిడిగా ఆపరేటర్లు ఉండేవారని, 2020 తర్వాత కాల్ సెంటర్‌తో కలిపి ముగ్గురు ఆపరేటర్లను ద్వారా సేవలు అందించారని గుర్తుచేశారు. మళ్లీ కొత్తగా టెండర్లకు వెళ్లనున్న నేపథ్యంలో సింగిల్ ఆపరేటర్ ద్వారా మూడు సేవలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న 108 అంబులెన్స్‌ల్లో 190 ఫిట్‌నెస్ కోల్పోయాయని, 2016లో కొనుగోలు చేసిన వీటిని అన్నింటినీ పూర్తిగా మార్చి కొత్త వాహనాలు కొనుగోలు చేయాలనే ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు. వీటికోసం రూ.60కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

# సాహో నితీశ్..

మెల్‌బోర్న్: తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (176 బంతుల్లో 105 నాటౌట్, 10 ఫోర్లు, 1 సిక్స్) వీరోచిత శతకంతో బాక్సింగ్ డే టెస్టులో భారత్ ఫాలోఆన్ గండాన్ని తప్పించుకోవడమే గాక మ్యాచ్‌పై పట్టు సాధించే ఆశలనూ మెరుగుపరుచుకుంది. నితీశ్‌తో పాటు వాషింగ్టన్ సుందర్ (162 బంతుల్లో 50, 1 ఫోర్) చరిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కించడమే గాక కంగారూల ఆధిక్యాన్ని గణనీయంగా తగ్గించారు. ఈ ఇద్దరి పోరాటంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 116 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన ఇంకా 116 పరుగులు వెనుకబడి ఉంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీశ్‌కు అండగా సిరాజ్ (2 నాటౌట్) క్రీజులో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టులు అంటే ఈడెన్ గార్డెన్‌లో లక్ష్మణ్, ద్రావిడ్ రికార్డు భాగస్వామ్యం.. కంగారూల గడ్డపై సచిన్, కోహ్లీ శతక గర్జన.. గబ్బాలో రిషభ్ పంత్ మెరుపులు.. గత రెండు పర్యటనలలో పుజారా డిఫెన్స్ గుర్తొస్తాయి. వీటికేమాత్రం తీసిపోకుండా మెల్‌బోర్న్‌లో నితీశ్, సుందర్ చరిత్రాత్మక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఓవర్‌నైట్ స్కోరు 164/5తో మూడోరోజు ఆట ఆరంభించిన భారత్.. ఆరంభంలోనే రిషభ్ (28) వికెట్‌ను కోల్పోయింది. సిరీస్‌లో చెత్త ఆటతో విమర్శల పాలవుతున్న పంత్.. మళ్లీ ఓ చెత్త షాట్ ఆడి పెవిలియన్ చేరాడు. స్కోరుబోర్డుపై మరో 30 పరుగులు చేరగానే జడేజా (17) కూడా నిష్క్రమించాడు. ఈ క్రమంలో వాషింగ్టన్‌తో జతకలిసిన నితీశ్.. ఎంసీజీలో కంగారూలకు కొరకరాని కొయ్యగా మారాడు. ఆసీస్ బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వకుండా నిలకడ ప్రదర్శించాడు. క్రీజులో నిలదొక్కుకునేదాకా షాట్ల జోలికి పోలేదు. లియాన్ బౌలింగ్‌లో లాంగాన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన అతడు.. ఒక్కో పరుగును కూడగడుతూ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. మరో ఎండ్‌లో సుందర్ అతడికి పూర్తి సహకారం అందించాడు. ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్.. బౌలర్లను మార్చి మార్చి ప్రయోగించినా వారికి ఒక్క అవకాశం కూడా ఇవ్వకుండా జాగ్రత్తపడ్డారు. లంచ్ తర్వాత స్టార్క్ వేసిన ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించిన నితీశ్.. తన కెరీర్‌లో తొలి అర్ధ శతకాన్ని 80 బంతుల్లో పూర్తిచేశాడు. మార్ష్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు బాదిన అతడు.. లియాన్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి 90లలోకి వచ్చాడు. ఇదే ఓవర్లో సుందర్ 146 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు. కానీ డ్రింక్స్ విరామం తర్వాత అతడు.. లియాన్ బౌలింగ్‌లోనే స్లిప్స్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో 127 పరుగుల 8వ వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సుందర్ నిష్క్రమించే సమయానికి నితీశ్ 97 పరుగుల వద్ద ఉండగా కమిన్స్ మరుసటి ఓవర్లో బుమ్రాను ఔట్ చేశాడు. దీంతో అందర్లోనూ టెన్షన్ మొదలైంది. సిరాజ్ క్రీజులో ఉండగా నితీశ్ నాన్ స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్నాడు. కానీ సిరాజ్.. కమిన్స్ ఓవర్‌లో మూడు బంతులను కాపాడుకుని నితీశ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. బొలాండ్ వేసిన 115వ ఓవర్లో మూడో బంతిని మిడాన్ దిశగా బౌండరీ తరలించడంతో అతడి తొలి శతకం పూర్తయింది.

# వైసీపీ నేతలకు అహంకారం తలకెక్కింది..

కడప/రాయచోటి: "గతంలో ఎంపీడీవో ప్రతాపరెడ్డి, శేఖర్‌నాయక్, శ్రీనివాసులరెడ్డిపై దాడి చేశారు. ఇప్పుడు జవహర్‌బాబుపై దాడి చేశారు. వైసీపీ నేతలకు అహంకారం తలకెక్కింది. తోలుతీసి కూర్చోబెడతాం. ఆధిపత్యపు అహకారంతో దాడిచేస్తే మీ అహంకారాన్ని అణిచేస్తాం" అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వం త్రికరణశుద్ధితో పనిచేస్తోందని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఎలా నియంత్రించాలో తెలుసనని వ్యాఖ్యానించారు. "వైసీపీ నాయకులు ఇష్టారాజ్యంగా గాలిలో విహరిస్తున్నారు. 11 సీట్లే వచ్చినా అహంకారం తగ్గలేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి కడప జిల్లా గాలివీడు మండలం ఎంపీడీవోపై శుక్రవారం దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడిలో గాయపడి ప్రస్తుతం కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంపీడీవో జవహర్‌బాబును శనివారం డిప్యూటీ సీఎం పరామర్శించారు. 15 నిమిషాల పాటు ఆసుపత్రిలో ఉండి ఎంపీడీవో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జవహర్‌బాబు, ఆయన భార్య అర్చన, కుమార్తె హాన్సి, కుమారుడు వినీత్‌లను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "గాలివీడు ఎంపీడీవోపై దాడి చేసిన వ్యక్తి జల్లా సుదర్శన్‌రెడ్డి. ఈయన లాయర్. స్టేట్ లా ప్రాసిక్యూషన్ ఆఫీసర్‌గా పనిచేసిన వ్యక్తి. ఆయన తల్లి మండల అధ్యక్షురాలు. తాళాలు అడిగితే ఇవ్వలేదని.. దాదాపు 11 మంది వ్యక్తులు దాడి చేశారు. కుటుంబ సభ్యులకు తాళాలు ఇవ్వడం కుదరదన్నందుకు ఇష్టానుసారం దాడికి తెగబడ్డారు. ఎంపీడీవో అంటే మండలానికి కలెక్టర్‌లాంటి వారు. ఆయనపై జరిగిన దాడిని రాష్ట్ర యంత్రాంగంపై జరిగిన దాడిగా భావించా" అని అన్నారు. జవహర్‌బాబును సుదర్శన్ రెడ్డి కులం పేరుతో దూషించినట్టు తెలిపారు. "ఎలా తిరుగుతావో చూస్తామని బెదిరించారు. గదిలో తలుపు వేసి అమానుషంగా కొట్టారు. గత ప్రభుత్వంలో మాదిరిగా రెచ్చిపోయారు. ఇష్టారాజ్యంగా అధికారులపై దాడి చేస్తే కూటమి ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించదు. ఆధిపత్యంతో దాడి చేస్తే తోలుతీస్తాం. 11 సీట్లు వస్తేనే గాల్లో తేలుతున్నారు. అవి కూడా లేకుండా చేస్తాం. మిమ్మల్ని ఎలా కిందికి దించాలో నాకు తెలుసు. చేసి చూపిస్తాం. ఏ అధికారిపై అయినా దాడులకు దిగినా, విధులకు అడ్డుపడినా కఠిన చర్యలు ఉంటాయి. దాడి చేసిన వారు లాయర్లు అయినా సరే ఏ చట్టాలు గానీ అధికారాలు గానీ మిమ్మల్ని రక్షించలేవు" అని హెచ్చరించారు. "ఆధిపత్య దాడులు చేస్తే ఎదుర్కోండి. మీకు అండగా మేముంటాం" అని రాయలసీమ యువతకు, ప్రజలకు పిలుపునిచ్చారు. దాడి చేసిన వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి భయపడేలా వ్యవహరించాలని సూచించారు. కడప జిల్లా సింహాద్రిపురం మండలంలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న విషయం తనకు తెలిసిందని చెప్పారు. కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## కరెంట్ ఛార్జీల పెంపు పై వైఎస్ఆర్సీపీ నేతలు అసత్యాలు మాట్లాడుతున్నారు : ఎన్డీయే కూటమి నేతలు





జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 28.ఏపీ లో కరెంటు ఛార్జీలు పెంపు పై వైఎస్ఆర్సీపీ నేతలు అసత్యాలు మాట్లాడుతున్నారని ఎన్డీయే కూటమి నేతలు ఆరోపించారు. శనివారం మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్డీయే కూటమి నేతలు మాట్లాడుతూ కరెంట్ ఛార్జీల పెంపు పాపం గత వైసిపి ప్రభుత్వ పణ్యమేనని, అలా కాకుండా టీడీపీ ప్రభుత్వమే ప్రజల పై కరెంట్ ఛార్జీల భారం వేసిందని, దానికి నిరసనగా ధర్నాలు, ర్యాలీలు చేయటం సిగ్గుచేటు అన్నారు. 6నెలలు నుండి కన్పించని ఈ మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇప్పుడు ఏదో ఉద్ధరించడానికి పుట్టిన దేవుడు లాగా రోడ్డు మీద కొచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సూపర్ 6 పథకాలు అమలు చేయకపోగా కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజల పై అధిక భారం వేసిందని, ప్రజలు త్వరలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని, ఈ విద్యుత్ ఛార్జీల పెంపు ను ఇంతటి తో ఆపాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన ఇంటి వద్ద నుండి తన అనుచరులతో కలిసి కరెంట్ ఆఫీసు వద్దకు ర్యాలీ గా వెళ్లి విద్యుత్ అధికారికి లేఖ ఇవ్వడం దెయ్యాలు వేదాలు వల్లించే విధంగా ఉందని కూటమి నేతలు ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, పంగులూరు అంజయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, టీడీపీ మహిళా అధ్యక్షురాలు బండారు కృష్ణవేణి, కజ్జం సైదయ్య, బండ్ల శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, కొమెర శివ, మాచర్ల వాసు మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ లో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన రాష్ట్ర టిడిపి కార్యానిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్, 28

నేడు అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు కడప రిమ్స్ హాస్పిటల్ నందు పరామర్శించి గాలివీడు కు వెళుతూ మార్గమధ్యమంలో రాయచోటిలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు భోజన విరామం కు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు



## అధికారులతో సమీక్ష సమావేశం

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా పోలవరం మండల ప్రజాపరిషత్ కేంద్రా కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రభుత్వ సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులతో వారితో సమీక్షా జరిపి పెండింగ్ ఉన్న వర్క్షని త్వరితగతిన బడ్జెట్ ఉంటే కంప్లీట్ చెయ్యాలని... మిగిలిన వర్కులు సంబందించిన రికార్డు ఇవ్వవలసింది గా అధికారులను ఆదేశించారు ...నా సాయ శక్తుల గౌరవ సీఎం ని, డిప్యూటీ సీఎం కి ఏజెన్సీ అవసరాల తెలియపరిచి మన నియోజకవర్గానికి ఫండ్స్ వచ్చేలా కృషిచేస్తానని తెలియజేసారు..అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు మనమందరం ఒక కుటుంబంల కలిసి పనిచేద్దాం... మన నియోజకవర్గాని మంచి అభివృద్ధి వైపు నడుపుదాం అని తెలియజేసారు..



## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి... ఘన స్వాగతం

కడప, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబరు,28 :

జిల్లాలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా శనివారం రోజు కడప లోని రిమ్స్ ఆసుపత్రిలో గాలివీడు ఎంపిడివో ను పరామర్శించేందుకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయం కు ఉదయం 11.48 గంటలకు చేరుకున్న గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, పీఆర్ కమిషనర్ కృష్ణ తేజ, పి ఎస్ టు డిప్యూటి సి యం మధుసూదన్, కడప ఆర్డీ ఓ జాన్, ఇర్విన్, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఎమ్మెల్సీ వైస్ ఛైర్మన్ జకీయా ఖానం, సికె దీన్నే తహసీల్దార్ నాగేశ్వర రావు ఇతర అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి రిమ్స్ ఆసుపత్రికి ఉదయం 11.52 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

# ఎంపిడిఓపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్





కడప, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 28 విధి నిర్వహణలో ఉన్న అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో సీఏ జవహర్ బాబుపై దాడి ఘటనను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని.. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పీఆర్%డ% ఆర్డీ, అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన దాడి ఘటనలో గాయపడి ప్రస్తుతం కడప రిమ్స్ జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో సీఏ జవహర్ బాబును.. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత ఎంపిడివో ఆరోగ్య పరిస్థితిని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఎంపిడివో కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఎంపిడివో సీఏ జవహర్ బాబుపై జరిగిన దాడిని అప్రజాస్వామిక చర్యగా పరిగణిస్తున్నామని, ఎన్డీయే ప్రభుత్వంలో ఇటువంటి దౌర్జన్యాలకు, రౌడీ చర్యలకు తావువ్వబోమన్నారు. బాధిత ఎంపీడీవోకు మెరుగైన వైద్యం అందించాలని జీజీహెచ్ వైద్యాధికారులను ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. దాడి ఘటనలకు సంబంధించి.. నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాల పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు డా.శ్రీధర్ చెరుకూరి, చామకూరి శ్రీధర్, ఉమ్మడి జిల్లాల ఎస్పీ విద్యాసాగర్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవోఓబులమ్మ,జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మన అందరిదీ ఒకటే వర్గం అది కూటమి వర్గం గుమ్మనూరు ఈశ్వర్



జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28 ( పామిడి )పామిడి పట్టణం టీడీపీ కార్యాలయం నందు కూటమి సభ్యులతో ఆత్మీయ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మనం అధికారంలోకి వచ్చి కేవలం ఐదు నెలల సమయం మాత్రమే అయిందని కొంతమందికి న్యాయం జరగలేదని బాధపడకూడదని కచ్చితంగా అందర్నీ గుర్తుపెట్టుకొని అందరికీ న్యాయం జరిగేలాగా చూస్తానని మనలో వర్గ విభేదాలు ఎక్కడ ఉండకూడదని మనమందరం ఒకటే వర్గం అది తెలుగుదేశం పార్టీ వర్గమన గుమ్మనూరు ఈశ్వర్ గారు తెలియజేశారు, ఈ సందర్భంగా పామిడి పట్టణం మరియు మండలంలో జరుగుతున్నటువంటి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అందరూ కలిసికట్టుగా పని చేసి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా చెయాలానీ గుమ్మనూరు ఈశ్వర్ పిలుపునిచ్చారు, అదే విధంగా నూతన సంవత్సరం కి తమ ఫ్యామిలీ అందుబాటులో ఉండనందున ఈరోజు పామిడి పట్టణ నాయకులందరూ ముందుగానే గుమ్మనూరు ఈశ్వర్ చేత కేక్ కట్ చేపించి ముందస్తుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీడీవో పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



గాలివీడు, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 28:-విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపీడీవో పై దాడి చేసిన వైసీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పై దాడి జరిగిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు. ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించి దాడికి గల కారణాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలపై ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం వారికి అలవాటుగా మారిందని. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అలాంటి దాడులకు వారు పూర్తిగా స్వస్తి పలకాలన్నారు. ప్రజల సంక్షేమం ప్రజల సుఖ సంతోషాలు కోరే ఈ ప్రభుత్వంలో ఎవరిపైన దాడులు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు.చిన్న చిన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోకుండా ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం ఎవరు క్షమించారన్నారు.గతంలో ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం వల్ల అధికారు, ప్రజలు వైసీపీకి మంచి గుణపాఠం చెప్పారన్నారు. గతంలో వైసిపి వారు చేసే అరాచకాలు అక్రమాలకు ప్రభుత్వ అధికారులు భయాందోళనకు గురి అయ్యేవారని దీంతో వైసీపీని నామరూపాలు లేకుండా తుడిచి వేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తన పార్టీకి జరిగిన ఘోర పరాజయాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులపై దాడులను పూర్తిగా మానుకోవాలన్నారు.

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ వస్త్ర దానం మరియు అన్నదానం

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ :డిసెంబర్ 28







అంతర్జాతీయ సేవా ట్రస్ట్ రిజిస్టర్ నెంబర్ 165 జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఎన్.ఆర్.ఐ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ఆశ్రమం నందు ఆకలి తీర్చుకుంటున్న వృద్ధ మహిళలకు చీరలు అందించారుఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దాదాపు మూడు సంవత్సరాలుగా నెలలో మూడు రోజులు ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు. అందులో భాగంగా 28-12-24 జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉదయం 12:30 నుండి సాయంత్రం నాలుగు గంటలకు వరకు ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం జరిపించారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేసి అందరికీ వడ్డించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆ దారిన వెళ్లే బాటసారులు సైతం ఆకలి తీర్చుకున్నారు అందరి ఆకలి తీర్చు కు ను గొప్ప అవకాశం కల్పించారు కులం, మతం, డబ్బు, ప్రాంతం, వర్గం, రాజకీయం, సంబంధం లేని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఇందులో ఏ ప్రాంతం వారైనా, ఏ వర్గం వారైనా, ఏ మతం వారైనా, ఏ కులం వారైనా, ఏ రాజకీయ పార్టీ వారైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం కల్పిస్తున్నారని ఈ ప్రాంతంను, అప్పారావు సర్కిల్ ,కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అని పిలవబడతారని ఇక్కడ కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయం, డబ్బు, ప్రస్తావనలేని అన్ని కులాల వారు, అన్ని మతాలవారు, అన్ని వర్గాల వారు వసతి పొందే గొప్ప అవకాశాన్ని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి స్థాపించారని మేనేజర్ రఘురామయ్య తెలిపారు. ముఖ్య గమనిక ఏ ప్రాంతం వారైనా అన్నదానం జరిపించవలసిన వారు పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా లేదా సేవాభావముతో అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులకు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని జీవనజ్యోతి ఆనందనిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్, 9703105755,9030068619,9440883354,8501005384,7893603901,8096480915,8688069374,

# కోమెర దుర్గారావు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం.



మాచర్ల జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28.మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమెరా దుర్గారావు ఆధ్వర్యంలో పట్టణంలోని 10 వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం జరిగింది. సభ్యత్వ నమోదు ఆవశ్యకత గురించి వార్డు ప్రజలకు దుర్గారావు తెలియజేశారు. వార్డు ప్రజలు టిడిపి కార్యకర్తలు తమ సభ్యత్వ నమోదును చేసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని స్పష్టం చేశారు. వంద రూపాయలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా ఆరోగ్య భీమా సౌకర్యం ఇలా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం కొద్దిరోజుల్లో ముగుస్తున్నదని ప్రతి ఒక్కరూ త్వరగా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కెమెరా సాంబశివరావు, పీట్ల రామంజి, ఉప్పుతోళ్ల చెన్నకేశవరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణ వార్త అత్యంత బాధాకరం : పత్తిపాటి



జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, డిసెంబర్ 28

దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన నేత భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణ వార్త అత్యంత బాధాకరం అని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని 10వ వార్డు యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర తెలిపారు.



## ఏపీలో సంక్రాంతికి 2,400 ప్రత్యేక ఆర్టీసి బస్సులు : ఏపీఎస్ ఆర్టీసీ

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 28ఏపీలో సంక్రాంతి పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే వారి కోసం 2,400 ప్రత్యేకబస్సులు నడిపించనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ తెలిపింది. జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీల్లేవనీ రెగ్యులర్ ఛార్జీలే ఉంటాయని స్పష్టం చేసింది. స్పెషల్ బస్సుల్ని ఎంజీబీఎస్కు ఎదురుగా ఉన్న పాత సీబీఎస్ గౌలిగూడ నుంచి నడిపనున్నట్లు ఏపీ ఎస్ఆర్టీసీ వివరించింది.



## ఏపీఆర్జేసి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, డిసెంబర్ 28.

ఏపీఆర్ జూనియర్ కళాశాలలో 1997-99 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం శనివారం స్థానిక కళాశాలలో నిర్వహించారు.25 సంవత్సరాల క్రితం ఏపీఆర్జేసి లో విద్యాభ్యాసం పూర్తి చేసిన 65 మంది పూర్వ విద్యార్థులు మరోసారి అదే కళాశాలలో ఒకే వేదికపై చేరుకున్నారు. ఒక్కసారిగా అందరిలో ఉద్వేగం..పరస్పర పలకరింపులు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆనాటి గురువులు ఎన్. రామలింగరాజు, రామదాస్, ఆనంద్ కుమార్, వీరబంధం,నాగరాజరావు,కృష్ణ ప్రసాద్ ,ప్రదీప్, సుధాకర్, వీరన్న, బిక్షమయ్య, కళాశాల ప్రిన్సిపాల్ సరోజిలను పూలదండలు,శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కిషన్ సింగ్, రాకేష్,తందన్,భరత్, నాగరాజు,చంద్ర సింగ్ రవీందర్, గొంతిన రమేష్ నాయుడు,కోట అనూక్,విజయ్, నరసింహ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు




## రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం.

జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 28.మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో, పిడబ్ల్యుడి కాలనీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శనివారం రోజు, మాచర్ల రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. జడ్పీ బాలుర హై స్కూల్ నందు ఈ శిబిరంలో విద్యార్థులకు చిన్న వయసులోనే వచ్చే దంత సమస్యలపై, మరియు దంత సంరక్షణ పై అవగాహన, వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పట్టణంలోని దంత వైద్యులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ విడేల హరీష్, డాక్టర్ లలిత్ కిరణ్, విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో రోటరీ క్లబ్ తరపున సీనియర్ వైద్యులు ఎస్. మురహరి రావు, కే. రామకోటయ్య విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, మానసిక ఆరోగ్యం పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, రొటేరియన్లు నాగూర్ వలి, పందిరి నరసింహారావు, జె వి కే ఎస్. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎం. రామారావు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, అమర్నాథ్, విల్సన్, శంకర నాయక్, సుబ్బారావు, కన్వీనర్ తుమ్మల సత్యప్రసాద్, జడ్పీ హై స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెలి పై రాష్ట్ర కార్యదర్శి ఫైర్

**మాచర్ల నియోజకవర్గాన్ని సర్వ నాశనం చేసిన ఏకైక వ్యక్తి పిన్నెల్లి - పంగులూరి. అంజయ్య**

**ఎమ్మెల్యేగా ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాను అన్నావు.. ఎప్పుడు అంటూ ప్రశ్నించిన పంగులూరి.అంజయ్య**



జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 28. మాచర్ల నియోజకవర్గాన్ని సర్వ నాశనం చేసిన ఏకైక వ్యక్తి ఉన్నారంటే అది వైయస్సార్ పార్టీ చెందిన మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కే దక్కిందని రాష్ట్ర కార్యదర్శి పంగులూరి.అంజయ్య అన్నారు. మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడు తూ.. వైసిపి పార్టీ విద్యుత్ ఛార్జీలు పెంచి అమాయకమైన ప్రజల పైన భారం పెంచి .. ఇప్పుడు పెంచిన ఛార్జీలను తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందడు గులేస్తుంటే . రాష్ట్రమంతా వైసీపీ నేతలు నిరసనలు చేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. వైసిపి హయాంలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి.. ఇప్పుడేదో జరిగిపోతుందంటూ బయటికి వచ్చి ప్రజలను నమ్మిం చేందుకు మీరు చేసే ప్రయత్నాలను ప్రజలు ఎవరు నమ్మేందుకు సిద్ధంగా లేరు అంటూ ఆయన అన్నారు.వైసీపీ పార్టీ లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తి ఎక్కడికో వెళ్లి.. ఇప్పుడేదో వచ్చి.. ఎదో జరిగిపోతుంది అంటే కుదరదు అని ఆయన అన్నారు. 2023లో ఓ సభలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 2024 రాజకీయంలో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానంటూ చెప్పిన మాటలు ఇప్పుడు ఏమయ్యాయి అంటూ పంగులూరి. అంజయ్య ప్రశ్నించారు. మీరు టిడిపి నేతలను ప్రశ్నించాలి అనుకుంటే ఇచ్చిన మాట ప్రకారం వైసిపి పార్టీకి రాజీనామా చేసి మాట్లాడాలని అయన అన్నారు. వైసిపి హయాంలో వేల సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పైన అక్రమ కేసులు బనాయించి..రౌడీ షీటర్లుగా చేయించి ఎన్నో ఇబ్బందులను గురిచేసిన ఘనత పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి దక్కిందని వారు అన్నారు అందుకే ప్రజలు మీకు సరైన గుణపాఠం చెప్పారని అయన అన్నారుమాచర్ల నియోజకవర్గన్నీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎన్నడు లేని విధంగా అభివృద్ధి బాటలోకి తీసుకెళ్తుంటే.. అభినందించాల్సింది పోయి .. విమర్శించడానికి మీకు సిగ్గు లేదా అంటూ ఆయన ప్రశ్నించారు..

# గాలివీడులో జరిగిన సంఘటన దురదృష్టకరం

**సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి వాస్తవాలను తెలియపరచాలి...**

**అధికారులను కోరిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి - జన సముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,28గాలివీడులో జరిగిన సంఘటన దురదృష్టకరమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటిలో ఎప్పుడూ కూడా హింసను ప్రేరేపించలేదని,భవిష్యత్తులో కూడా ప్రేరేపించమ న్నారు. నాకు తెలిసిన సమాచారం మేరకు గాలివీడు ఎంపీడిఓ కార్యాలయ క్రింది స్థాయి సిబ్బంది మండల పరిషత్ కు సంబంధించిన ఫైల్స్ లలో ఎంపిపి గారు సంతకాలు చేయాలని, ఆ ఫైల్స్ ను వారి తల్లికి చేరవేయాలని మాజీ ఎంపిపి, ప్రస్తుత ఎంపిపి కుమారుడైన జల్లా సుదర్శన్ రెడ్డిని కోరారన్నారు. వారి కోరిన మేరకు సుదర్శన్ రెడ్డి ఎంపీడిఓ కార్యాలయానికి వెళ్ళారన్నారు. తన తల్లికి సంబంధించిన వస్తువులు ఎంపిపి ఛాంబర్లో ఉన్నాయని వాటిని తీసుకుని, ఎంపీపీకి చేరవేయాలని అందుకు ఎంపిపి గదికి తాళాలు తీయాలని ఎంపిడిఓ జవహర్ బాబును కోరారన్నారు. కొంతమంది ముందస్తు వ్యూహంతో అక్కడే ఉండి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారన్నారు. ప్రజా స్వామ్యంలో అన్ని కోణాలను పరిశీలించాల్సి వుంటుంద న్నారు. సంఘటన జరిగీ జరగకముందే ఐదు, పది నిమిషాలల్లోనే తెలుగుదేశం పార్టీకి చెందిన వందలాది మంది అక్కడికి చేరుకోవడం, మనుషుల పైన పెప్పర్ స్ప్రే లాంటి చల్లడం (మిరియాల పొడి పిచికారి), అక్కడ భయాందోళనలు సృష్టించడం, పై స్థాయిలో నుంచి ఫోన్లు రావడం, అసభ్యకర పదజాలాలతో దూషించడాలు జరిగిన సంఘటలన్నింటిపై పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. వాస్తవాలు పూర్తిగా తెలుసుకోకుండా సుదర్శన్ రెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. అక్కడికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవహరించిన తీరుపై వీడియోలు కూడా ఉన్నాయని ఇందుపై విచారణ చేయాలని ఆయన అధికారులను కోరారు. ఇందుకు సంబంధించి గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ సంఘటనపై వస్తున్నట్లు తెలిసిందన్నారు. డిప్యూటీ సీఎం గారు జరిగిన సంఘటనలో ఫోన్ కాల్ డేటాను తెప్పించుకుని, నిమిషాల పరిధిలోనే తెలుగుదేశం పార్టీ వారు చేరుకుని వ్యవహరించిన తీరుపైన పూర్తి స్థాయి విచారణను చేయాలని ఆయన కోరారు. ఎంపిడిఓ జవహర్ బాబు ఆరోగ్యవంతుడిగా ఉండాలని, ధైర్యంగా ఉండాలన్నారు. ఆ నిమిషంలో ఏమి జరిగిందో కానీ, జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు. ఎప్పుడూ కూడా ప్రజాస్వామ్యంలో హింసను ఎప్పుడు కూడా దరిదాపులకు ఎవ్వరూ రానివ్వకూడదన్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరుబాటకు ప్రజల్లో వచ్చిన మంచి స్పందనను డైవర్ట్ చేయడానికి కుట్రలు పన్ను తున్నారన్నారు.ఎటువంటి సంఘటననైనా వాస్తవాలు ఉండాలన్నారు.ఈ సంఘటనలో సంబంధంలేని వ్యక్తులను కేసులో ఇరికించరాదని,పూర్తి స్థాయిలో విచారణ జరిపి,నిజ నిర్ధారణ జరిగిన అనంతరమే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సంఘటనకు సంబందించి సంఘటనకు మునుపు, సంఘటన తరువాత ఫోన్ కాల్స్ డేటా పై విచారణ జరిపితే నిజాలు అందరికీ తెలుస్తాయని పోలీసు అధికారులను శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# ఎంపీడీవో పై దాడిని ప్రభుత్వంపై దాడిగానే చూస్తాం :- పవన్ కళ్యాణ్

***11 సీట్లు వచ్చినా అహంకారం తగ్గలేదు... తోలు తీసి కూర్చోబెడతాం: పవన్ కళ్యాణ్***






అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 28 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా లో జరిగిన వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడ్డ ఎంపీడీవో జవహర్ బాబు రిమ్స్ ఆసుపత్రిలో జవహర్ బాబును పరామర్శించిన పవన్ కళ్యాణ్ఎంపీడీవోపై జరిగిన దాడిని ప్రభుత్వంపై జరిగిన దాడిగానే చూస్తామన్న పవన్మిమ్మల్ని ఎలా కంట్రోల్ చేయాలో ప్రభుత్వానికి తెలుసని వ్యాఖ్యసీఐ వెళితే కానీ పరిస్థితి కంట్రోల్ కాలేదన్న పవన్వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరామర్శించారు. దాడి గురించి బాధితుడిని, ఆయన కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'నేనున్నా... మీరు ధైర్యంగా ఉండండి' అని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వైసీపీపై నిప్పులు చెరిగారు. అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ఎంపీడీవో అంటే మండలానికి కలెక్టర్ లాంటి అధికారి అని చెప్పారు. జవహర్ బాబును దారుణంగా కొట్టారని... ఆయనపై దాడి చేసిన సుదర్శన్ రెడ్డి గతంలో కూడా పలువురు అధికారులపై దాడి చేశాడని తెలిపారు. ఇంకా వైసీపీ రాజ్యం నడుస్తోందని అనుకుంటున్నారని... 11 సీట్లు వచ్చినా వీళ్లకు ఇంకా అహంకారం తగ్గలేదని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై జరిగిన దాడిని ప్రభుత్వంపై జరిగిన దాడిగానే చూస్తామని చెప్పారు. సీఐ వెళితే గానీ పరిస్థితి కంట్రోల్ కాలేదని చెప్పారు. అహంకారంతో దాడి చేస్తే తోలు తీసి కూర్చోబెడతామని హెచ్చరించారు. మిమ్మల్ని ఎలా కంట్రోల్ చేయాలో కూటమి ప్రభుత్వానికి తెలుసని... చేసి చూపిస్తామని హెచ్చరించారు. జవహర్ బాబును చంపుతామని బెదిరించారని... ఇలాంటి నాయకులు ఎన్నికల్లో పాల్గొనాలి అంటే భయపడే పరిస్థితి రావాలని పవన్ అన్నారు. మండల స్థాయి అధికారిని కులం పేరుతో దూషించడం పరిపాటి అయిందని మండిపడ్డారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పులివెందుల ప్రాంతంలో ఒక రైతు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని... దీనిపై విచారణ జరుగుతోందని తెలిపారు.




## సర్వ సభ సమావేశం ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు

దొనకొండ డిసెంబర్ 28 జనసముద్రం: మండల కేంద్రంలో సర్వ సభ సమావేశం మండల అభివృద్ధి కార్యాలయం సమావేశం హాలు నందు ఎంపీపీ బోరి గొర్ల ఉషారాణి మురళి మరియు మండల అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి, జడ్పిటిసి సుధాకర్ వారి ఆధ్వర్యంలో మండల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు సర్పంచులు సమావేశం ఏర్పాటు చేశారు.ప్రకాశం జిల్లా దొనకొండలో సర్వసభ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు... మండల అభివృద్ధి కార్యాలయం నందు మండల సమావేశం హాల్ నందు ఆయా శాఖల అధికారులకు సమావేశం ఏర్పరిచి పలు అంశములను వివరించడమైనది ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు త్రాగునీటి సమస్య పంచాయతీలలో ఉందని దాన్ని వెంటనే పరిష్కరించే మార్గం చేయాలంటూ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ విద్యాశాఖ మరియు విద్యుత్ శాఖ హౌసింగ్ శాఖ ఐసీడీఎస్ వైద్యశాఖల అధికారులు వారి వారి ఆఫీసుల్లో ప్రజలకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని నిర్వహిస్తున్న విధులను కార్యక్రమాలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ నాగూర్, విద్యాశాఖ అధికారి, ఎం సాంబశివరావు, ఐసిడిఎస్ సిడిపిఓ, సిహెచ్ భారతి, ఆర్టీసీ సీఐ ధనలక్ష్మి, వైద్యశాఖ కే సునీత, హౌసింగ్ శాఖ ఏ ఈ హనుమం తరావు ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్ కుమార్ వ్యవసాయ శాఖ నంద్యాల మల్లికార్జున్, ఏపీవో, ఏపీఎం, గ్రంధాలయశాఖ, బీసీ ఎస్సీ వెల్ఫేర్, పంచాయతి సర్పంచులు, పంచాయతీ కార్యదర్సులు తదితరులు పాల్గొన్నారు



## సిఏ జవహర్ బాబుపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన

దొనకొండలో డిసెంబర్ 28 జన సముద్రం:మండల కేంద్రంలో అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు నిరసన తెలిపారు వివరాల్లోనికి వెళ్ళగా 27వ తేదీ శుక్రవారం అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి ఎ జవహర్ బాబు పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన దొనకొండ మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఎం శ్రీదేవి ఏవో దావూద్ ఎంపీడీవో ఆఫీస్ ఉద్యోగులు ఎంఈఓ సాంబశివరావు సిడిపిఓ భారతి విద్యుత్ శాఖ ఏఈ కిరణ్ కుమార్ ఏపీవో దేవయ్య రెవెన్యూ శాఖ అధికారి బాజీ తదితరులు పాల్గొని నిరసన వ్యక్త పరచడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు పై దాడి ఘటనను నిరసన వ్యక్తపరుస్తూ శుక్రవారం జరిగిన దాడి ఘటనలో గాయపడి ప్రభుత్వ కడప రిమ్స్ జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో సిఐ జవహర్ బాబును దాడి కి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు విద్య నిర్వహణలో ఉన్న సీఏ జోహార్ బాబుకు జరిగిన దాడిని అప్రజా స్వామిక చర్యగా పరిగణిస్తున్నామని ఇటువంటి దౌర్జన్యాలు రౌడీ చర్యలకు తావు ఇవ్వకూడదంటూ బాధ్యత ఎంపీడీవోకు మెరుగైన వైద్యం అందించాలని నిందితులను కఠినంగా వ్యవహరించాలని వారు తెలిపారు

## ఏసీబీకి పట్టుబడిన డిప్యూటీ తహసిల్దార్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 28 శంకరపట్నం)



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం 6000 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు శనివారం పట్టుకున్నారు. నాలా కన్వర్షన్ కోసం మండలంలోని ఎరడపల్లి గ్రామానికి చెందిన రైతు కల్వకుంట్ల నవీన్ రావు వద్ద నాలా కన్వెన్షన్ కోసం 6,000 రూ. లంచం డిమాండ్ చేశారు.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. శనివారం ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సమగ్ర విచారణ అనంతరం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు



## బిసి సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన తీన్మార్ మల్లన్న టీం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 28) స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం రోజు హన్మకొండ జిల్లాలో ఏకాశీల పార్క్ వద్ద బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించడం జరిగింది.వారికి మద్దతుగా బీసీల ఆశాజ్యోతి బీసీల కోసం అహర్నిశలు హరితపించే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆశయాలకానుగుణంగా హుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం ఈ సత్యగ్రహ దీక్షలో పాల్గొని కచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ బీసీ లకు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆజాద్ యూత్ ఫెడరేషన్ , హుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం ఇంచార్జి కొంగంటి రాజుకుమార్, కో కన్వీనర్ దాట్ల శ్రీనివాస్,కమలాపూర్ మండలం అధ్యక్షులు కోవరాజు సాగర్, జమ్మికుంట మండలం అధ్యక్షులు నేదురు కుమారస్వామి, ఇల్లంతకుంట మండలం అధ్యక్షులు దేవరాజు, వీణవంక అధ్యక్షులు వినయ్ చందర్,సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రవీణ్ ,సంధ్యల వెంకటేశ్వర్లు టీం సభ్యులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం డిసెంబర్ 28 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఈ రోజు అయ్యప్ప స్వాములు నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు పాల్గొన్నారు,పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ గారిని అయ్యప్ప స్వాములు శాలువాతో ఘనంగా సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ స్వామి వారి కృపతో అందరూ పాడిపంట,సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారిని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గారి వెంట అయ్యప్ప స్వాములు గంగ నరేందర్ రంగారావు రమేష్ గౌడ్ రాంరెడ్డి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## పి.జనార్దన్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్.వెంకటేష్ ముదిరాజ్

మాజీ.మంత్రివర్యులు పి.జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో కాలనీ వాసులతో కలిసి పి.జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుర్పించిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ అనంతరం ఆయన మాట్లాడుతూ పి జనార్దన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల నాయకుడు హైదరాబాద్ చుట్టుపక్కల ఎంతో మంది పేదలకు గూడు నీడ కల్పించిన గొప్ప వ్యక్తి ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాటం చేసిన గొప్ప మానవతవాది అంటూ తెలియజేశారు వారి జీవితాన్ని ఎంతోమంది ప్రేరణగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తున్నారు తన ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా నడుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీ.మహాదేవ్ పోర్ల రాజు వి.వెంకటేష్ తాయప్ప ఎస్. వెంకటేష్ నాగరాజు పి.లక్ష్మణ్ వి.శివ వి.శ్రీకాంత్ మహేష్ బబ్లు తదితరులు పాల్గొన్నారు



## సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా 13,100

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం డిసెంబర్ 28 మెదక్ జిల్లా

సమగ్రశిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా ఈరోజు 4గంటలకు మదూర్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మెదక్ జిల్లా కలెక్టర్ ముందు సమ్మె చేస్తున్న శిక్షణాశిభిరంలో సమ్మెకు మద్దతు తెల్పనైనది.మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులకు మదూర్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు ఆర్థిక మద్దతుగా 13100/- రూపాయలు అంద జేయ డం జరిగింది.

# జనంలో యువనేత మద్దుల

**- ఊరి సేవలో ముందుంటా..**

**- ఇప్పటికే పలుసేవా కార్యక్రమాలు చేపట్టిన ప్రశాంత్**

**- ప్రజాప్రతినిధిగా గెలిపిస్తే వారి సేవలో ఉంటా**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 28 వీణవంక) త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ఆశావహులు సైతం పోటీలో నిలబడేందుకు ఇప్పటి నుంచే సమాయత్తమవుతున్నారు. ముఖ్యంగా యువతకు ఈ సారి లోకల్ బాడీ ఎలక్షన్స్ లో పోటీకి చాన్స్ ఇవ్వాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామ యువనేత ప్రశాంత్ పటేల్ మద్దుల..గ్రామ శ్రేయస్సుకు ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టారు. తనను ప్రజాప్రతినిధిగా గెలిపిస్తే చేపించబోయే కార్యక్రమాలను సైతం మేనిఫెస్టోగా ప్రకటించి చర్చనీయాంశమయ్యారు. ఇటీవల గ్రామ సమస్యలపై స్థానిక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ కు సైతం వినతిపత్రం సమర్పించారు. లస్మక్కపల్లి గ్రామ సమస్యల పరిష్కారానికి యువనేత ప్రశాంత్ తన వంతు కృషి చేస్తున్నారు. వొడితల ప్రణవ్, కొమ్మిడి రాకేశ్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ



ముందుంటానని ప్రశాంత్ వెల్లడించారు. కొవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఊరు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రశాంత్ పటేల్ మద్దుల..నాడు పలువురికి నిత్యావసర వస్తువులను అందజేశారు. తన సొంత ఖర్చుతో సామగ్రి అందజేయడానికి ముందుకొచ్చి శభాష్ అనిపించుకున్నారు. దానితో పాటు గ్రామంలో చనిపోయిన పేదవారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి..పలు కుటుంబాలకు అండగా నిలిచారు. ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం"మానవసేవ-మాధవసేవ" అని మాటల్లో చెప్పకుండా ఆచరణలో చేసి చూపించారు.. చూపిస్తున్నారు ప్రశాంత్ మద్దుల. లస్మక్కపల్లి గ్రామ పరిధిలో ప్రజల కోసం ఇటీవల సీజనల్ డిసీజెస్ నేపథ్యంలో 'ఉచిత వైద్య శిబిరం' ఏర్పాటు చేశారు. సుమారు 200 మందికి పైగా గ్రామస్తులు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. 'ఆదిత్య ఆస్పత్రి' వారి సహకారంతో గ్రామస్తుల కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి సక్సెస్ చేసిన ప్రశాంత్‌ను ఊరి ప్రజలు అభినందిస్తున్నారు. సమస్యలపై 'మద్దుల' గళంలస్మక్కపల్లి చెక్ డ్యామ్ కు మరమ్మతులు చేసి..నీటి వృథాను అరికట్టాలని ప్రశాంత్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాల నేపథ్యంలో దారికి అడ్డుగా ఉన్న భారీ చెట్లు తొలగించేందుకు ప్రశాంత్ ముందుకొచ్చి.. తన సొంత ఖర్చుతో వాటిని క్లియర్ చేశారు. లస్మక్కపల్లి-నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు రోడ్డుకు ఆనుకుని ఇబ్బందికరంగా మారిన క్రమంలో..ప్రశాంత్ జేసీబీ సాయంతో వాటిని తొలగించారు. ప్రధాన రహదారిపై రోడ్డు బురదమయంగా మారడంతో..మొరం పోయించారు. స్వయంగా ఆయనే పారతో మొరం చదును చేసి రోడ్డు బాగు చేశారు. రెండు పదుల వయసులోనే నలుగురికి ఉపయగోపడే పనులు చేస్తూ 'సేవా మార్గంలో ప్రశాంత్' ముందుకు సాగుతుండటం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆయన్ను అభినందిస్తున్నారు. యువనాయకుడిగానే కాకుండా భవిష్యత్తులో ప్రజాప్రతినిధిగా ప్రశాంత్ మరింత ముందుకు సాగాలని, ఉన్నతస్థాయికి ఎదగాలని ఊరి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేనిచో జనవరిలో నిరవధిక సమ్మె

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టర్ ఆఫీస్ ముందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మె చేయడం జరిగింది.ఈ సమ్మెకు ముఖ్యఅతిథిగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ లు పాల్గొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీలో సుమారు 60000 వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పనిచేస్తున్నారు.గ్రామాలలో పారిశుద్ధం,మంచినీటి సరఫరా,వీధిలైట్లు,డంపింగ్ యార్డ్స్,హరితహారం,వైకుంఠ దామాలు ,ట్రాక్టర్ డ్రైవర్లు,ఆఫీస్ నిర్వాహన తదితర పనులు చేస్తున్నారు.వీరందరికీ పర్మనెంట్ చేయాలని జీవో నెంబర్ 51ని సవరించాలని అందులో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరి వారిగా వేతనాలు పెంచాలని కరోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని జిల్లాలో బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తదితర సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘాల జేఏసీతో చర్చలు జరపాలని విన్నపించడం జరిగింది.డిసెంబర్ 6న ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది.ఏమాత్రం సమస్యల పైన దృష్టి పెట్టనందున సమస్యల పరిష్కారంకై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేయడం జరుగుతుంది.యాదాద్రి జిల్లాలో కార్మికులు 3000 మంది కార్మికులు పనిచేస్తున్నారు.కానీ ఆన్లైన్ లో 1876 మంది కార్మికులు పనిచేస్తూనట్టూ ఉన్నాది.కానీ సుమారు 1350 మంది అదనంగా ఆన్లైన్లో నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్రం పేరుతో ఉద్యోగులకు ఐడి కార్డు ఇవ్వాలని ప్రతి కార్మికునికి 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని వయస్సు మీరిన వారిని తొలగిస్తే ఐదు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం



ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.వెంటనే స్పందించాలి ఈ వారం వ్యవధిలో సమస్యలు పరిష్కరించాలి.లేనిచో జనవరి 5వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్లామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాయ కృష్ణ,ఆంజనేయులు,మధు,అదే విధంగా జిపి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బందెల బిక్షం,గడ్డం ఈశ్వరయ్య,జిల్లా నాయకులు మంచాల రేణుక,నకరికంటి రాము,కిష్టయ్య,పరశురాములు, రమేషా ,బాలరాజు, బాబు,పాపయ్య, స్వామి,శంకర్,మహిళా కన్వీనర్లు మణమ్మ విజయ,లలిత,అనిత,ప్రమీల,శారద తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి ద్వారా డాక్టరేట్ అందుకున్న లాస్య ఇన్ఫోటెక్ ఎండీ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 28: విద్యా, నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన, సమాజాభివృద్ధిమరియు సామాజిక సేవకి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానంలిలాస్య ఇన్ఫోటెక్ ఎండీ, ఓరుగంటి వెంకటేశ్వర్లు విద్యా, నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన, సామాజిక సేవ, సమాజాభివృద్ధికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. అట్టడుగు వర్గాలను ఉద్ధరించడానికి, ప్రజా రవాణాను మెరుగుపరచడానికి మరియు ఈ ప్రాంతంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి వెంకటేశ్వర్లు చేసిన అవిశ్రాంత ప్రయత్నాలకు ఈ ప్రతిష్టాత్మక గౌరవం అందుకున్నారు. సంవత్సరాలుగా, వెంకటేశ్వర్లు ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కొత్త ఐటి పార్క్ ఏర్పాటుతో సహా, ఈ ప్రాంతం యొక్క సామాజిక ఆర్థిక పరిస్థితులను గణనీయంగా ప్రభావితం చేసే వివిధ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో రైలు అనుసంధానం కోసం ఆయన చేసిన ప్రయత్నాలు సమాజం యొక్క క్లిష్టమైన రవాణా అవసరాలను పరిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేయడం శుభపరిణామం. అంతేకాకుండా , వెనుకబడిన వర్గాలు మరియు చాలా వెనుకబడిన వర్గాల కోసం అతని పని రాజకీయ మరియు వ్యాపార కార్యకలాపాలలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మరియు వారి సాధికారత కోసం భరోసా ఇస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వృద్ధాశ్రమాలు మరియు అనాథ శరణాలయాలకు మద్దతుగా కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలతో పాటు విద్యార్థి మరియు మహిళా సాధికారత కోసం వెంకటేశ్వర్లు యొక్క అంకితభావం సామాజిక సంక్షేమం పట్ల ఆయనకున్న లోతైన నిబద్ధతను ప్రతిబింబిస్తున్నారు.



ఈ గుర్తింపు పొందడం నాకు చాలా గౌరవంగా ఉంది మరియు నా సంఘం నుండి నాకు లభించిన మద్దతుకు చాలా కృతజ్ఞతలు" అని వెంకటేశ్వర్లు అన్నారు. "సమాజంలో సానుకూల మార్పును తీసుకురావడానికి ఈ అవార్డు నాకు స్ఫూర్తినిస్తుంది." అని అన్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవం 28-12-2024న తమిళనాడులోని హొసూర్‌లోని హిటెల్ హిల్స్‌లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీచే నిర్వహించబడింది, ఇక్కడ వెంకటేశ్వర్లు సమాజానికి చేసిన సేవలకు అధికారికంగా గుర్తింపు పొందారు.



## అనారోగ్యంతో ఆటో డ్రైవర్ బాల సింగ్ మృతి

**- మృతుని కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేసిన జై గట్టు మైసమ్మ ఆటో యూనియన్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.28)జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధి రాజీవ్ గృహకల్పలో నివాసముండే జై గట్టు మైసమ్మ ఆటో యూనియన్ సభ్యుడు ఆటో డ్రైవర్ బాలు సింగ్ నాయక్ శుక్రవారం రోజు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న జై గట్టు మైసమ్మ ఆటో యూనియన్ అధ్యక్షులు మందుల మహేందర్,వైస్ ప్రెసిడెంట్ చిట్టిబాబు,క్యాషియర్ పాండుల ఆధ్వర్యంలో ఆటో యూనియన్ కమిటీ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆటో యూనియన్ తరపున 10 వేల రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మందుల మహేందర్ మాట్లాడుతూ మృతుడు బాల్ సింగ్ అందరితో కలివిడిగా ఉంటూ జీవనం సాగించేవాడని దురదృష్టవశాత్తు అనారోగ్యం కారణంగా ఆయన మరణించడం చాలా బాధాకరం భగవంతుడు మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను అని మృతుల కుటుంబానికి మా ఆటో యూనియన్ తరపున అండగా ఉంటామని ఆయన అన్నారు.



## పోలిశెట్టి లక్ష్మి నరసింహరావు గారికి రెండవ డిమాండ్ నోటీసును టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి అందజేశారు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 29 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ రైస్ మిల్ లో పనిచేసే దిన సరి కూలీలకి 8 గంటల పని విధానం అమలు చేయాలని దినసరి కూలీలు,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహ రావు కి రెండవ డిమాండ్ నోటీస్ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తో కలిసి అందజేశారుఈ సందర్భంగా రోషపతి మాట్లాడుతూ ఈనాడు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లులలో పనిచేసే కార్మికులకు రోజుకూలితో పాటు అల్వెన్స్ పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.10 గంటల నుంచి 12 వరకు మిల్లులో వివిధ పనులు చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని రైస్ మిల్లు లో ఎక్కువ మంది మహిళలు రోజు వారిగా పని చేస్తున్నారని వారి ఇంటి వద్ద కూడా కుటుంబ పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని మహిళా కూలీలను దృష్టిలో పెట్టుకొని ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్ దిన కూలీల టి యన్ టి యు సి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల కోటమ్మ అమరవరపు స్వరూప మున్ని సుజాత ఫాతిమా వీరమ్మ తదితరులు పాల్గొన్నారు


# పురుగుల మందు తాగి యువకుడు మృతి



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట
మండలం డిసెంబర్ 28 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో పురుగుమందు తాగి నాగరాజు 35 ఆత్మహత్య చేసుకున్నాడు నాలుగు రోజుల క్రితం ఫైనాన్స్ కిస్ చెల్లించలేదని బైక్కు రికవరీ ఏజెంట్లు లాక్కెళ్లారు. దీంతో మనస్థాపానికి గురైన యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అతడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# అన్న ప్రసాద ధాతకి సన్మానం



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట
మండలం డిసెంబర్ 28 మెదక్ జిల్లా

శంకరంపేట మండలంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ కార్యక్రమంలో భాగంగా అన్నదాన ప్రభువైన శ్రీ కొలుకూరి రాజిరెడ్డి గారిని సన్మానించిన గురు స్వాములు. ఈ కార్యక్రమంలో గంగ నరేందర్ రంగారావు రమేష్ గౌడ్ రాజు నవీన్ గౌడ్ హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.28)
జనసముద్రం న్యూస్

బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలో చిలువేరు నారాయణ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.వారితో పాటు పీఏసీఎస్ చైర్మన్ బాలనర్సింహ, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్,మాజీ సర్పంచ్ నవీన్,పోషం రెడ్డి,ఆంజనేయులు,శ్రీనివాస్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన ఏ ఈ


జనసముద్రం న్యూస్ డిసెంబర్ 29 హుజూర్నగర్
నియోజకవర్గ ఆర్సి అలవాన రవికుమార్

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో రెడ్డపొంగు నరసింహారావు ప్రమీల దంపతులు కుమారుడు వివాహం వేడుకల్లో నేరేడుచర్ల ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ చిలక నవీన్ పాల్గొని వధూవరని ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మఠంపల్లి మండలం అక్షిత రిపోర్టర్ కొత్తపల్లి కుమార్ మఠంపల్లిమీసేవ చిలక రాంబాబు చిలక ప్రేమ్ కుమార్ సాగర్ సిమెంట్ పిట్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని



నూతన వధూవరులను ఆశీర్వదించినారు

# జిల్లా కేంద్ర ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.28,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర ఆసుపత్రిని కలెక్టర్ హనుమంతరావు శనివారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించి ఉద్యోగుల పనితీరు,అటెండెన్స్,వారి వివరాలపై ఆరా తీశారు.కొద్దిసేపు రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆపదలో వచ్చిన వారికి తక్షణ సాయం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు.
ఆస్పత్రిలో ఉన్న మందుల వివరాలపై అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు.

# క్రీడాకారులకు టి షర్ట్స్ అందజేత

జనసముద్రం న్యూస్ భీమారం:

భీమారం మండలంలోని దాంపూర్ గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు భీమారం మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల-లక్ష్మణ్ టీ షర్ట్స్ అందజేశారు మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల లక్ష్మణ్ మాట్లాడుతూ దాంపూర్ గ్రామంలో ని యువకులు మంచిర్యాలలో జరుగుతున్న అటల్ బిహారీ వాజపేయి స్మారక క్రీడా పోటీలలో పాల్గొంటున్నందున డ్రెస్ కోడ్ తప్పనిసరి ఉండాలని యువకులు తన దృష్టికి తీసుకురావడంతో వారికి టి షర్ట్స్ అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు



# ప్రభుత్వ అధికారులు ఏజెన్సీ చట్టాలను గౌరవించాలి

జనసముద్రం న్యూస్
గంగారం మండలం డిసెంబర్ 28 :

గంగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకటరత్నం మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఏజెన్సీ చట్టాలను గౌరవించాలని ఏజన్సీ చట్టాలకు లోబడి పని చేయాలని కోరారు.ఉమ్మడి కోత్తగూడ మండలంలో అనుమతులులేకుండాబోర్లు.బావులు.విద్యుత్ కనెక్షన్. వేయిస్తునఏజెంట్లు మరియు బోరు బండి యజమానులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కొత్తగూడెం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అధికంగా ఆదివాసీలు నివసిస్తున్నారు.వారికి ప్రత్యేక సంకృతి సాంప్రదాయాలు హక్కులు చట్టాలు కలిగి ఉన్నాయని పూర్వం ఈ దేశం కోసం ఎందరో ఆదివాసీలు



స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి అమరులు అయ్యారని తెలిపారు.

# కుటుంబ సభ్యుల సమక్షంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ ,

మునగాల ప్రతినిధి,
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28

మునగాల గ్రామానికి చెందిన వాసా శ్రీనివాసరావు కళావతి దంపతుల కుమారుడు వాసా దిలీప్ మండల కేంద్రంలో ప్రజ్ఞా పాఠశాల నందు పాఠశాల స్థాయి విద్యను పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించి గత పది సంవత్సరాల క్రితం అమెరికాలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉద్యోగం చేస్తూ తన పుట్టిన గ్రామ ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనతో, దివ్యాంగుల కోసం 12 ట్రై సైకిళ్లను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి శనివారం మండల కేంద్రంలోని శివాలయం దేవస్థానం నందు తన కుటుంబ సభ్యుల సమక్షంలో 12 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది, అనంతరం నిర్వహించిన సమావేశంలో



ఎన్నారై వాస దిలీప్ మాట్లాడుతూ
తాను పుట్టి పెరిగిన ఊరికి ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం మరియు దైవ కార్యక్రమాల కోసం తన సంపాదించిన సంపాదనలో 10% వెచ్చించి ప్రతి సంవత్సరం ఇదే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు,



ఈ సందర్భంగా దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాసా దిలీప్ యశస్విని దంపతులు, మరియు వాస శ్రీనివాసరావు కళావతి దంపతులు, గోవిందరావు పుష్పలత దంపతులతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

డిసెంబర్ 28 (జనసముద్రంన్యూస్ చింతపల్లి): చింతపల్లి మండల పరిధిలోని నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవేపై మదనాపురం వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి మరొక ఇద్దరికి తీవ్ర గాయాలు పోలీసులు వివరాలు తెలిపిన ప్రకారం కర్మన్ ఘాట్ హైదరాబాద్ చెందిన నీలకంటి చరణ్ కార్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు కారు ఓనర్ స్నేహితులైన వనం కార్తికేయ నల్ల వినయ్ కుమార్, ఏ చరణ్ , సమడం దీపక్ లను శుక్రవారం వైజాగ్ కాలనీకి విహారయాత్రకు తీసుకువచ్చి తిరిగి రాత్రి హైదరాబాద్ వెళుతుండగా మార్గం మధ్యలో మదనపురం వద్ద పెట్రోల్ అయిపోవడంతో రోడ్డుపై కారు ఆగిపోవడంతో కారును పక్కకు పెడదామని



వనం కార్తికేయ, చరణ్ , దీపక్ లు వెనకనుంచి కారు నెట్టుతుండగా అదే సమయంలో బాపూజీ నగర్ గ్రామపంచాయతీ కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన దుంప రాములు తన వాహనమైన అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని అతివేగంగా నడుపుకుంటూ వచ్చి కారును బలంగా ఢీకొట్టడంతో కారు నెట్టుతున్న వనం కార్తికేయ తలకు మరియు ఇతరచోట్ల బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. చరణ్ మరియు దీపక్ లకు బలమైన గాయాలు కావడంతో వారి చికిత్స నిమిత్తం మాల్ లోని లైఫ్ స్టార్ ఆసుపత్రికి తరలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చింతపల్లి ఎస్ఐ బి యాదయ్య తెలియజేశారు.

# మాజీ ప్రధాని గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ కు చిత్రపటానికి నివాళులు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :

భారతదేశ మాజీ ప్రధాని,ఆర్థికవేత్త, దేశాభివృద్ధికి ఎనలేని తోడ్పాటును అందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌లి మృతి సందర్భంగా ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ చౌరస్తా వద్ద నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాడు అని కొనియాడారు అంతేకాకుండా వలసలను నివారించడానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చాడు మరియు సమాచార హక్కు చట్టం అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరాల



నిర్మల వెంకటస్వామి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవెస్ చిస్తీ, బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్,మాజీ సర్పంచ్లు నానం కృష్ణ,జీలుగు సతీష్ పవన్, తంగెలిపల్లి శ్రీనివాస్, కనుకుంట్ల బాబురావు, పకీర్



కొండల్ రెడ్డి, కోట మహేందర్, చుక్క స్వామి బొల్లేపల్లి అశోక్, మంగ ప్రవీణ్,కనుకుంట్ల కొండల్,బింగి భిక్షపతి,లుర్దు,మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామశాఖఅధ్యక్షులు,మాజీప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు..

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్)

## (ఏ జి పి) గా తాటి పాముల సునీత ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన తాటి పాముల సునీత గతపదిసంవత్సరాలుగాలాయర్గా మహబూబాబాద్ కోర్టు నందు పనిచేస్తున్నారు.ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులలో మహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జిస్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ తాటి పాముల సునీత ను ప్రభుత్వం నియమించడంతో శుక్రవారం ఆమె విధుల్లో చేరారు.గత పది సంవత్సరాలుగా అనేకమంది నిరుపేదలకు ఎన్నో విధాల ఆదరిస్తూ తన వంతు సాయంగా ఉచితంగా అనేక కేసులను



పరిష్కరించారు. రాబోవు కాలంలో తన వంతు బాధ్యతగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తన వంతు బాధ్యతగా సేవ చేయడమే తన కర్తవ్యం అంటు మీడియాకు తెలిపారు.
ఇంత చిన్న వయసులోనే ప్రభుత్వం తనను గుర్తించి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బాధ్యతలు అప్పగించినప్రభుత్వానికిమరియుబార్ అసోసియేషన్ ప్రెసిడెంట్,సీనియర్ న్యాయవాదులకు,తోటి కోర్టు కార్యాలయ ఉద్యోగులకు శుభాకాంక్షలు అనంతరం కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,స్నేహితులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు,బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు తాటి పాముల సునీతను అభినందించారు.

# రెవెన్యూ కార్యాలయంలో విద్యార్థులకు అవగాహన



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
డిసెంబర్ 28 మెదక్ జిల్లా

రెవెన్యూ శాఖ కార్యాలయంలోని రికార్డుల పట్ల మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు చిన్న శంకరంపేట ఎమ్మార్వో మన్నన్ తెలిపారు. ఇండస్ట్రియల్ విసిట్ కార్యలయంలో భాగంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజుపాలెం జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 28
జక్కారాముదంపతులు. తమ కుమార్తె జక్కా ఉమామహేశ్వరి జన్మదినపుట్టిన రోజువేడుకఈరోజు సాయంత్రం8 గంటలకునిర్వహించారు.
తమస్నేహితులు బంధువులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



# ఈ నెల 30 న ఖమ్మం జిల్లా యం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సదస్సును విజయవంతం చేయండి: మేకల రాజా మాదిగ



- మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు..
- ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమల కొరకై...

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 28,

ఫిబ్రవరి 3 న హైదరాబాద్ కేంద్రంగా జరిగే వెయ్యి గొంతులు ఎలక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం కొరకు ఈనెల 30 న ఖమ్మం కేంద్రంగా అంబేద్కర్ భవన్ నందు జరుగు యం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమావేశముకు మధిర అన్ని గ్రామ స్థాయి కమిటీలు మరియు మండల స్థాయి యం యస్ పి అనుబంధ సంఘాల నాయకులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని యం ఆర్ పి ఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ పిలుపునివ్వడం జరిగింది

## నిబద్ధతతో పనిచేస్తే ఉన్నత శిఖ రాలు

### -శ్రీనివాసరావు పదవీ విరమణ సభలో వక్తల వెల్లడి

జనసముద్రం న్యూస్ కోహెడ
డిసెంబర్ 28 :(కోహెడ ప్రసాదరావు)
వృత్తిని నిబద్ధతతో కొనసాగిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని నాగరాజు శ్రీనివాస్ రావు నిరూపించారు. క్లర్క్ కం క్యాషియర్ గా శాతవాహన గ్రామీణ బ్యాంకులోఉద్యోగంలో చేరిన నాగరాజు శ్రీనివాసరావు హైదరాబాదులోని కేంద్ర కార్యాలయంలో చీఫ్ మేనేజర్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ గావించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, సన్నిహితులు కరీంనగర్ పట్టణంలోనిశ్వేతాహెూటల్లోగురువారం సాయంత్రం ఉద్యోగ విరమణ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, శ్రీనివాసరావు బ్యాంకింగ్ రంగానికి చేసిన సేవలను కొనియాడారు. 19వ ఏట పోస్ట్ ఆఫీస్ లో క్లర్క్ గా ఉద్యోగములో చేరిన ఆయన 1986 ఆగస్టు 21న క్లర్క్ కం క్యాషియర్ గా శాతవాహన గ్రామీణ బ్యాంక్ లో



ఉద్యోగం సంపాదించారు. లింగన్నపేటలోని శాతవాహన గ్రామీణ బ్యాంక్ కార్యాలయంలో విధుల్లో చేరిన ఈయన, తదనంతరం శనిగరం, కోహెడ, హుస్నాబాద్, కొదురుపాక, గూడెం, కరీంనగర్ మెయిన్ బ్రాంచ్, రేకుర్తి , మంచిర్యాల్ , వేములవాడ తదితర ప్రాంతాలలో పనిచేశారు. శాతవాహన గ్రామీణ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారిన తర్వాత చీఫ్ మేనేజర్ గా ప్లానింగ్ విభాగంలో పనిచేశారు. విధుల్లో నిర్వహించిన ప్రతిభ అనుసారంగా స్కేల్ వన్ నుండి వరసగా స్కేల్ 4 వంటి ప్రమోషన్లను అందుకొని మేనేజర్ గా ( ఆర్ఎం స్థాయి) ఉన్నత శిఖరాలను అధిరోహించడం పట్ల వక్తలు అభినందించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన ఈయన ప్రస్తుతం కరీంనగర్లో స్థిరపడ్డారు. ఈయన సతీమణి శ్రీదేవి మానకొండూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు శాలువాలతో సత్కరించి అభినందించారు. సమావేశంలో డాక్టర్ అశ్విని యాంకర్ గా వ్యవహరించగా, సమావేశంలో బ్యాంక్ ఉన్నతాధికారులు, పలువురు రాజకీయ నాయకులు బంధువర్గం స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూరేండ్ల నా ఊరు గేయానికి కళాకారుల ఎంపిక

- ముఖ్య అతిథులుగా జన్నారం తాజా మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్ర శేఖర్
- పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జాక్కు భూమేశ్

ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 28 జనసముద్రం న్యూస్
శనివారం రోజున జన్నారం మండల కేంద్రం లోని పి ఆర్ టీ యు భవన్ లో వరంగల్ శ్రీనివాస్ రాసిన నూరేండ్ల నా ఊరు గేయ కావ్యం అయిన "ఓయమ్మ నా పల్లె సీమ "అనే 243 చరణాల సుదీర్ఘ పాట ను పాడించాడానికి కళాకారులను ఎంపిక చేశారు.
ఈ నాటి కార్యక్రమా నికి దుందాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు అధ్యక్షత వహించగా వరంగల్ శ్రీనివాస్ ముఖ్యఅతిథి గా పాల్గొన్నాగా, జన్నారం తాజా మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కార్యక్రమం లో సంగీత దర్శకుడు మల్లిక్ తేజ, జూపక శీను, ఉప్పులేటి నరేష్,



కొండు జనార్ధన్, లింగంపల్లి రాజలింగు, ముల్కల్ల మురళి, లావుడియా రమేష్ కొండుకూరి రాజు, ఆకుల నరసయ్య, పాల్గొన్నారు. కట్ట రాజ మౌళి, జక్కు భూమేష్ లు గేయ రచయిత శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని మంచేరియల్, నిర్మల్ మరియు ఆసిఫాబాద్ జిల్లాల నలుమూలల నుండీ ప్రముఖ కళాకారులు హాజరై పాటలు పాడి వినిపించారు.. ఈ ఓయమ్మ నా పల్లె సీమ " పాటను 243 మంది గాయని గాయకులచే పాడించి ఓ కొత్త ఒరేవడిని సృష్టించనున్నారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం :

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొండపోచమ్మ నుండి వచ్చే జగ్దేవ్ పూర్ కాల్వ – తుర్కపల్లి కాల్వ – యం తుర్కపల్లి కాల్వ తుర్కపల్లి మండలం పల్లెపాడు గ్రామం వద్ద ఆగి ఉన్న 5కి.మీ కాల్వ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు ఈ కాల్వ పనులు పూర్థి అయితే రుస్తాపూర్, పెద్దతండా, వడపర్తి, అనంతారం, తాజ్ పూర్, హన్మపురం, భువనగిరి చెరువులు వడపర్తి కత్వ నుండి భువనగిరి మండలంలోని గ్రామాలకు మరియు బీబినగర్ చెరువు నిండి రైతులకు నీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి బ్లాక్ ప్రెసిడెంట్



చిక్కుల వెంకటేష్ గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్, నానం కృష్ణ ,పకీర్ కొండల్ రెడ్డి, సతీష్ పవన్ తుమేటి



వెంకటేష్, సత్తిరెడ్డి శివ కుమార్ సిరిపంగ చందు ఏడమేకల మహేష్ వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం.




మెదక్ జిల్లా ప్రతినిధి,
డిసెంబర్ 28 (జనసముద్రం న్యూస్):–
పోతంశెట్టి పల్లి శివారులో గల మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి శవం శనివారం లభించింది. గ్రామస్తులు, కొల్చారం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుంచి ఏడుపాయలకు వెళ్లేదారిలో మొదటి బ్రిడ్జి సమీపంలో సుమారు 40– 50 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి శవం మంజీరా నది నీటి మడుగులో లభించింది. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు కొల్చారం ఏఎస్ఐ తారా సింగ్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎరుపు రంగు బనీన్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు ఏఎస్ఐ తెలిపారు. పోతంశెట్టిపల్లి పంచాయతీ కార్యదర్శి అరుంధతి ఫిర్యాదు మేరకు ఏ ఎస్ ఐ తార సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మొక్కుబడిగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

### ప్రజా వేదికకు ప్రజలు ఉపాధి కూలీలు కరువు.. అధికారుల సమాచారం లోపమే కారణం

మునగాల, డిసెంబర్ 28, జనసముద్రం న్యూస్
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో 2023 ,2024 ఆర్థిక సంవత్సరంలో 6 కోట్ల రూపాయల పైబడిన నిధులతో చేపట్టిన పనుల వివరాలను శనివారం నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదికలో చర్చించాల్సి ఉండగా స్థానిక అధికారుల సమాచార లోపంతో ఉపాధి కూలీలు రాజకీయ పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు లేకుండా ఏకపక్షంగా సామాజిక తనిఖీప్రజా వేదిక తూతూ మంత్రంగా నిర్వహించారని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఉపాధి హామీ పథకంలో వివిధ గ్రామాల్లో జరిగిన



అవినీతి అక్రమాలను స్థానిక అధికారులు కావాలని దాచిపెట్టారని, ప్రజల, ప్రజా ప్రతినిధుల సమక్షంలో వివిధ అంశాలపై చర్చించే సమావేశానికి ప్రజలు ఉపాధి కూలీలు హాజరు కాక పోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ముక్తకంఠంతో మండిపడుతున్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక సమావేశంలో ప్రజలు హాజరు కాకపోవడంతో కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు అధికారులుఏకపక్షంగా ఉపాధి నిధులపై చర్చ ఆరోపణ వాదన లేకుండా తీర్మానం చేసి చేతులు దులుపుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు . ఇట్టి విషయంపై ఉన్నత అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహించిన అధికారుల తీరుపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ గా కుక్క దువ్వ అశోక్ ఎన్నిక...

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నియమామిక పత్రం అందుకున్న కుక్క దువ్వ అశోక్..





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
భువనగిరి పట్టణలోని హనుమాన్ వాడకు చెందిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం కమిటీ చైర్మెన్ గా కుక్కదువ్వ అశోక్ గారిని నూతనంగా నియమించిన్నారు స్థానిక భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందచేశాడు. ఈ దేవస్థానం ఆలయ మూ కమిటీ సభ్యులుగా ఆకుల శివ నాగేందర్. కానుగంటి ప్రేమ్ కుమార్. వడ్డె జ్యోతి.ఉగ్గి బాలరాజ్ లు ఎక్స్ అఫీషియ మెంబర్ రామగిరి కోటేశ్వర శర్మ పంతులు నియమించబడ్డారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు గ్రంధాలయం చేర్మెన్ అవైస్ చిస్తి కూర వెంకటేష్ పిట్టల బాలరాజ్ జంగిటి వినోద్ కుమార్ పాల్గొన్నారు నూతన ఆలయ కమిటీ చేర్మెన్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన పెద్దలకు పేరు పేరుణ కృతజ్ఞతా తెలియజేస్తు రానున్న రోజులో ఆలయం అభివృధి కృషి చేస్తానని తెలిపారు .భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో అభివృధి చేస్తానని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజా నాయకుడు అమరజీవి కామ్రేడ్ బి ధర్మన్న 24వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

### సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ పిలుపు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28
మహబూబాబాద్ పట్టణ పరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేత ప్రజా నాయకుడు మాజీ సర్పంచ్ మానుకోట ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ బి ధర్మన్న 24వ వర్ధంతి సభ రేపు డిసెంబర్ 29న కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీలోని ధర్మన్న స్తూపం వద్ద నిర్వహించుతున్నామని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, మానుకోట ప్రాంతంలో అనేక చారిత్రాత్మక ఉద్యమాలు నిర్వహించి దొరలగడీలను బద్దలు కొట్టిన మహానేత ధర్మన్న అన్నారు
వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర ధర్మన్నది అన్నారు అనేక నిర్బంధాలు అనేక మర్డర్ కేసులు ఎదురైన కేసులకు భయపడని గొప్ప



నేత అని అన్నారు, కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నో సేవలు గ్రామానికి అందించాడని అన్నారు శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిపించడంలో ధర్మన్న పాత్ర కీలకమైంది అని అన్నారు.
ధర్మన్న తమ సొంత ఆస్తిని సైతం ఉద్యమాలలో పెట్టి పేద ప్రజల పక్షాన నిలబడి కొట్లాడాడు అన్నారు, పార్టీలో ఎన్ని సమస్యలు వచ్చినా భయపడకుండా పార్టీని నడిపిన గొప్ప నేత ధర్మన్న అన్నారు
రేపు కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీలో ధర్మన్న స్తూపం దగ్గర నిర్వహించే 24వ వర్ధంతి సభకు పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ 24వ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ ది రెడ్డి గార్లు పాల్గొంటారని తెలిపారు రేపు కోరుకొండ పల్లి గ్రామంలో ధర్మన్న విగ్రహం దగ్గర వర్ధంతి సభ కలదు
అమరజీవి ప్రజానేత కామ్రేడ్ బి ధర్మన్న వర్ధంతి సభ రేపు కోరుకొండపల్లి గ్రామంలో కలదు
అమరజీవి ప్రజా నేత కోరుకొండ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ధర్మన్న 24వ వర్ధంతి సభ కోరుకొండ పల్లి గ్రామంలోని ధర్మన్న విగ్రహం దగ్గర కూడా కలదని తెలిపారు
ఈ కార్యక్రమం సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని ఈ వర్ధంతి సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పిన

మహబూబాబాద్ జిల్లా,
జనసముద్రం న్యూస్ గంగారం డిసెంబర్ 28
గంగారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జెఎసి తరుపున ఈ రోజు గంగారం ఎంపిడిఓ ఆఫీసు ఆవరణలో టోకెన్ సమ్మెను నిర్వహించడం జరిగింది.అలాగే దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలోఎంపిడిఓఅప్పారావు.ఏపీఓహరికృష్ణ. గ్రామ పంచాయతీ మండల అధ్యక్షులు ఎండీ హైమద్ పాషా.కారోబార్మల్కంశ్రీకాళ.కమిటీసభ్యులు అనిల్.



రవితేజ.రఘు . నాగేశ్వర్రావు.నర్సయ్య.వెంకన్న.ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

## కాలేజ్ వాకర్ అసోసియేషన్ మాజీ భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఘన నివాళులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28
కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం దివంగత మాజీ భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఉపాధ్యక్షులు
జరుపుల వీరన్న గారి అధ్యక్షతన జరిగిన
ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలోతెలంగాణరాష్ట్రాన్నిసాధించుకున్నామని,ఆధార్కార్డు,సమాచార హక్కు చట్టం, పనికిఆహార పథకం లాంటి ప్రజలకు ఉపయోగకరమైన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశారని కొనియాడారు.



మన్మోహన్ సింగ్ గారు ఆర్థిక మంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా చాలా చక్కటి సేవలు భారతదేశానికి అందించి ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసి భారత దేశ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాడని అన్నారు. పై కార్యక్రమంలో కాళోజి వాకార్స్ అసోసియేషన్ బాధ్యులు పూజారి వెంకటేశ్వర్లు, మేడ వెంకట్, మధ్యర్ల రాజన్న, వేముల రవీందర్, దేవ్ సింగ్ ,రాంబాబు ,శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎంపీడీవో గారు, పులి దామోదర్, డోలీ జగదీష్, లింగాల సాగర్, మేకల కృష్ణయ్య, పెద్ది వెంకన్న, గోనే శ్యామ్ రావు, ఆకుల వెంకటేశ్వర్లు, నరసింహారావు, బద్రు, గునుగంటి కమలాకర్, కిషన్ నాయక్ ,నేతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన 'లక్కీడ్రా'లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరిగిందని ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ తెలిపారు.
ఈ సందర్భంగా మొదటి బహుమతి ఎలక్ట్రిక్ బైక్ బొమ్మ శ్రీనివాస్ అందుకోగా రెండవ బహుమతిగా టీవీ కట్టెకోల పద్మ మరియు 3వ బహుమతిగా హెూమ్ థియేటర్ గడ్డం మహేశ్వర్, వీటితో పాటు 15 కన్సోలేషన్ బహుమతులను గెలుపొందిన వారికి అందించడం జరిగిందని వారు తెలిపారు. లక్కీడ్రాలో పాల్గొన్న మరియు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన అయ్యప్ప భక్తులు, స్వాములకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రావణ్ కుమార్ ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మామిడాల నిరంజన్, చల్ల శివారెడ్డి, భైరగోని కిట్టుగౌడ్ మరియు స్వాములు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram